క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 15-3-2025


# జగదీష్ రెడ్డి సస్పెన్షన్‌కు నిరసనగా బీఆర్ఎస్ ర్యాలీ





**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాల వరకూ సస్పెండ్ చేసిన చర్యను ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచనతో మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభమైంది. అంబేద్కర్ విగ్రహం వద్ద చేరిన కార్యకర్తలు, నేతలు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, కమిషన్లు, ఢిల్లీకి పంపే లెక్కలు వంటి ముఖ్యమైన అంశాలపై సభలో చర్చ జరగకుండా అడ్డుకునేందుకే జగదీష్ రెడ్డిపై ప్రభుత్వం ఈ చర్య తీసుకుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే ఈ సస్పెన్షన్ జరిగిందని, అయితే ఈ చర్యలకు భయపడకుండా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల అమలుపై ప్రశ్నించగానే భయపడిన ప్రభుత్వం బీఆర్ఎస్ నేతల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. కానీ ఒకరి గొంతును నొక్కినంత మాత్రాన పోరాటం ఆగదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడైనా నిలదీసే ధైర్యం తమకుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతు బంధు మాజీ జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎండి. మోహిసిన్ అలీ, ధనావత్ చిట్టిబాబు నాయక్, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, అన్నబీమోజు నాగార్జున చారి, పాలుట్ల బాబయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



# అక్షర స్కూల్ 16వ వార్షికోత్సవ వేడుకలు



**కోదాడ మార్చి 14 ( క్రైమ్ మిర్రర్):** అక్షర స్కూల్ 16వవార్షికోత్సవ వేడుకలు శుక్రవారం కోదాడ పట్టణంలోని కట్టుకొమ్ముగూడెం రోడ్ నందు గల అక్షర స్కూల్ వార్షికోత్సవ వేడుకలను కరస్పాండెంట్ సజ్జ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి బొప్పన భారతి, తుమ్మల సుశీల దేవి లు పాల్గొని వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో విన్యాసాలతో చేసి ఆకట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ. పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలు పండుగలు వాటి విలువల గురించి స్కూల్ విద్యార్థులు విన్యాసాలు చేసి ప్రదర్శించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వేడుకలకు పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జులు షాహిన్, మారుతి, అనిత, రామ్మోహన్ రావు తదితరులు పిల్లల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దండు మల్కాపురం గ్రామంలో ఘనంగా హెూలీ వేడుకలు

**ఒకరినొకరికి రంగులు చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలిపిన దేప శ్యాంసుందర్ ముదిరాజ్**

చౌటుప్పల్ మార్చి 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): హెూలీ పండుగ శుభ సందర్భంగా దండు మల్కాపురం గ్రామంలో మాజీ వార్డు మెంబర్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్, గ్రామంలోని నాయకులు యువకులతో హెూలీ సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సుక్క రవిందర్, మాజీ రామలింగెశ్వర స్వామి దేవల చైర్మన్ కలగోని శ్రీదర్ గౌడ్ లకు రంగులు చల్లి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ హెూలీ వేడుకలలో జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుర్ర శివ కుమార్ గౌడ్, ఈద్దుల మహేందర్ యాదవ్, పల్లకాడు దర్శన్ గౌడ్, కంచర్ల మదుసుదన్ రెడ్డి, దౌడి లింగస్వామి, గుండ్ల లింగస్వామి, పక్కిరు వంశీదర్ రెడ్డి, చిట్టంపల్లి మహేందర్, నెల్కికంటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.







# బైక్ అదుపు తప్పిన ఘటనలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



చౌటుప్పల్, మార్చి 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్ ప్రతినిధి): బైక్ అదుపు తప్పి కింద పడి తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు. బైక్ అదుపు తప్పిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ప్రమాదం ఈ నెల 13న గురువారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని గౌరెల్లి గ్రామానికి చెందిన చెంచల అశోక్ (48), వృత్తి రిత్యా తాపీ మేస్త్రీ, గత 8 సంవత్సరాలుగా మజీద్‌పూర్ గ్రామంలో తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. దండు మల్కాపురం లోని పారిశ్రామిక పార్కులో మేస్త్రీగా పనిచేస్తున్నాడు. రోజూ మాదిరిగానే గురువారం సాయంత్రం దండు మల్కాపురం లోని పారిశ్రామిక పార్కులో తన పనిని ముగించుకొని బైక్ పై ఇంటికి తిరిగి వస్తుండగా, పారిశ్రామిక పార్క్ లో బైక్ ను అతివేగంగా నడుపుతూ పారిశ్రామిక పార్క్ నుండి బయటకు వెళ్తుండగా గేట్ గోడను బలంగా ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. అతని తలకు తీవ్ర గాయం కావడంతో చుట్టుపక్కల వారు 108 అంబులెన్స్ కు ఫోన్ చేసి, ప్రథమ చికిత్స తర్వాత హైదరాబాద్ లోని నీలాద్రి ఆసుపత్రికి తరలించారు. అక్కడ అశోక్ పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. 2025 మార్చి 14 న తెల్లవారుజామున సుమారు 03:58 గంటలకు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి సోదరుడు చెంచల రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మన్మథ కుమార్ తెలిపారు.



# అక్రమంగా నిల్వ ఉంచిన 20 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్, ఆటో పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

ఎద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోరామగుండం పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్సు సీఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో ఎస్ఐ రాజేష్, టాస్క్ ఫోర్సు సిబ్బందితో కలిసి పెద్దపల్లి జోన్ బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల గ్రామం లో ఒక షెడ్ లో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారం మేరకు తనిఖీ చేయగా అక్కడ ఉన్న ఇద్దరు వ్యక్తులను వ్యక్తిని అదుపులోకి తీసుకుని, పిడియస్ రైస్ తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆటో ట్రాలీ, నిల్వ ఉన్న సుమారు 20 క్వింటల్లా బియ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

పట్టుబడిన నిందితుడి వివరాలు

1.బోయిని పెద్ద రాజాం , గోదావరిఖని. 2.పాస్తం బాబు, కన్నాల. స్వాదినపరుచుకున్న 20 పిడిఎస్ రైస్, ఆటో మరియు నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బసంత్ నగర్ పోలీస్ వారికీ అప్పగించడం జరిగింది. వాటి విలువ సుమారు 78,000 రూపాయలు.

# హెూలీ వేడుకల్లో పాల్గొన్న గంట వెంకటరమణ రెడ్డి, గాండ్ల మోహన్



పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ బ్యూరోరామగిరి మండలం సెంట్రనరి కాలనీలో హెూలీ పండుగ పురస్కరించుకుని వివిధ పార్టీ నాయకులు హెూలీ సంబరాలు పాల్గొని సన్నిహితులకు కార్యకర్తలకు నాయకులకు రంగులు పూసుకొని హెూలీ సంబరాలు సెంటనరీ కాలనీ లో ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గాండ్ల మోహన్ ఐ ఎన్ టి యు సి నాయకులు పరంకుశం శ్రీనివాసాచారి మరియు నాయకులు తీగల శ్రీధర్ ఆసం తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# మునుగోడులో ఘనంగా హెూలీ సంబరాలు





మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండల వ్యాప్తంగా హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు..చిన్నా,పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరు తీరొక్క రంగులు ఒకరికొకరు చల్లుకుంటూ వేడుకలు జరుపుకున్నారు..గురువారం రాత్రి మునుగోడు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం బొడ్రాయి ఆవరణలో మాజీ సర్పంచ్ మిరియాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యములో కామదహన కార్యక్రమం నిర్వహించారు..గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

